CMACS CMACS CMACS

# చాణక్య MMA కో - ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టరు నెం. AMC / EGDT / DCO / 2010 / 332

డోర్. నెం. 74-9-10, ప్రకాశంనగర్, రాజమహేంద్రవరం - 533 103

ఫోన్: 0883 - 2434545, 83338 28745, 94911 48510

e-mail : cmacs@rediffmail.com

Web : chanakyamacs.org

## 10వ వార్షిక నివేదిక 2020-21

స్థాపితం : 2010

ప్రారంభం : 04-04-2011

# 10వ వార్షిక నివేదిక 2020-21

సమర్పణ

పాలకవర్గం తరపున

శ్రీ జె. నారాయణమూర్తి, అధ్యక్షులు

తేది : సెప్టెంబరు 25, 2021 - మహాజన సభ సాయంత్రం 4.00 గం.లకు

వేదిక :

**చాణక్య MMA కో-ఆపరేటివ్ సొసైటీ లి.,**

హెడ్ ఆఫీసు ప్రాంగణం, ప్రకాశంనగర్, రాజమహేంద్రవరం

macs
Trusted Co-operation

## పాలకవర్గ సభ్యులు

| | |
|---|---|
| శ్రీ జె. నారాయణమూర్తి | అధ్యక్షులు |
| శ్రీ ఎస్. రవీంద్రకుమార్ | ఉపాధ్యక్షులు |
| శ్రీ ఎ.ఎన్.ఎస్.ఎస్.వి.రామారావు | కార్యదర్శి |
| శ్రీ పి. శ్రీనివాసమూర్తి | సహాయ కార్యదర్శి |
| శ్రీ కె.రామచంద్రరావు | కోశాధికారి |
| శ్రీ ఎస్.పి.బి.ప్రసాదరావు | డైరెక్టర్ |
| శ్రీ పి.నాగేశ్వరరావు | డైరెక్టర్ |
| శ్రీ సిహెచ్.వేంకటేశ్వర దత్తు | డైరెక్టర్ |
| శ్రీ కె.దుర్గా ప్రసాద్ | డైరెక్టర్ |
| శ్రీ జె.శ్రీనివాసగోపాల్ | డైరెక్టర్ |
| శ్రీ వి. వీరభద్రరావు | సి.ఇ.ఓ. |

## సలహాదారులు

| | |
|---|---|
| శ్రీ కె.వెంకట్రావు | అడ్వకేట్ |
| శ్రీ ఎస్.వి.ఎస్.ఎస్.సోమయాజులు | వేల్యూయర్ |
| శ్రీ డి.కామేశ్వరరావు & కో | చార్టర్డ్ అకౌంటెంట్స్ |

## ప్యానల్ ఇంజనీర్స్

రాజమండ్రి : శ్రీ బి.రవిశంకర్
శ్రీ బి.మురళీకృష్ణ

కాకినాడ : శ్రీ వి.నాగేశ్వరరావు
శ్రీ కృష్ణ బాలార్క తెర్లి

తణుకు : శ్రీ M.S. రామమోహనరావు

## ప్యానల్ అడ్వకేట్స్

రాజమండ్రి : శ్రీ P.A. సూర్యనారాయణమూర్తి
శ్రీ కె. జగదీష్ కుమార్
శ్రీ ఎం. శివప్రసాద్

కాకినాడ : శ్రీ ఎమ్.డి.అల్తాఫ్

తణుకు : శ్రీ బుస్సి

# చాణక్య MMA కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టరు నెం. AMC/EGDT/DCO/2010/332
డోర్.నెం.74-9-10, ప్రకాశం నగర్, **రాజమహేంద్రవరం - 533 103.**
ఫోన్ : 0883 - 2434545, 83338 28745

## 10 వ మహాజన సభ నోటీసు

ది.25-9-2021 వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు పై సంఘం యొక్క సర్వసభ్య సమావేశము హెడ్ ఆఫీస్ డో. నెం. 74-9-10, పాత ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ప్రకాశం నగర్, రాజమహేంద్రవరం నందు ఏర్పాటు చేయడమైనది. కావున సంఘ సభ్యులందరూ తప్పక హాజరుకావలసినదిగా కోరుచున్నాము.

### చర్చనీయాంశములు

1) 2020-21 సం॥నకు పరిపాలనా నివేదికను చదవగా విని ఆమోదించుట గురించి

2) 2020-21 సం॥నకు ఆడిట్ రిపోర్టు చదివి ఆమోదించుట గురించి

3) 2020-21 సం॥నకు జమా ఖర్చులను గురించి మరియు అంచనాకు మించిన ఖర్చులను ఆమోదించుట గురించి

4) 2020-21 సం॥నకు వచ్చిన నికర లాభములను బైలా ప్రకారం పంచుట గురించి

5) 2021-22 సం॥నకు అంచనా బడ్జెట్‌ను ఆమోదించుట గురించి

6) 2021-22 సం॥నకు సహకార సంఘముల చట్టము 1995 సెక్షన్ 27 ప్రకారము సంఘమునకు సంబంధించిన లెక్కలను చట్టరీత్యా ఆడిట్ చేయుటకు ఆడిటరు గారిని నియమించుటకు మరియు ఫీజు నిర్ణయించుట గురించి

7) బైలా ప్రకారం డైరెక్టర్ల బోర్డులో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయుట గురించి

8) బైలా ప్రకారం డిస్‌ప్యూట్ సెటిల్‌మెంట్ కమిటీ / ఆర్బిట్రేషన్ కమిటీ ఏర్పాటు చేయుట గురించి

9) ఛైర్మన్ గారిచే ప్రవేశ పెట్టబడు ఇతర విషయములపై చర్చించుటకు


రాజమహేంద్రవరం
ది. 3-9-2021

**కరోనా నివారణకు
మాస్కు ధరించండి
సామాజిక దూరం
పాటించండి**

ఇట్లు
పాలకవర్గము వారి అనుమతితో
**జె. నారాయణమూర్తి**
ఛైర్మన్

# చాణక్య MMA కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టరు నెం. AMC/EGDT/DCO/2010/332
డోర్.నెం.74-9-10, ప్రకాష్ నగర్, **రాజమహేంద్రవరం - 533 103.**
**ఫోన్ : 0883 - 2434545, 83338 28745, 94911 48510**



**జననం :**
**14-11-1964**

**మరణం :**
**04-06-2017**

# కీ॥శే॥ దినవాహి వెంకటరమణ గారు

## ఫౌండర్ చైర్మన్ (2011-2017)

**పోటీతత్వం కన్న సహకారతత్వమే ఎల్లప్పుడూ శక్తివంతమైనది**

# 10 వ వార్షిక పరిపాలనా నివేదిక

గౌరవ సొసైటీ సభ్యులందరికీ నమస్కారములు

## మన సొసైటీ :

మన సొసైటీ నిబంధనావళి (బైలాలు) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల చట్టం 1995 అనుసరించి 10వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నేడు జరుపు కుంటున్నాం. మనదేశ బ్యాంకింగ్ రంగంలో, సహకార రంగంలో ఆర్థిక, సామాజిక రంగాలలో పలు కీలక పరిణామాలు మన సహకార వ్యవస్థ పురోగతిపై సానుకూలంగానో లేక ప్రతికూలంగానో చూపించగల ప్రభావాలను అంచనా వేసుకొని ముందుకు సాగవలసి ఉంటుంది. గత ఆర్థిక సంవత్సరం (2020-21)లో మన సొసైటీ పనితీరును, కార్యకలాపాలను సమీక్షించుకొని, రానున్న కాలంలో లక్ష్యాలను చేరుకునేందుకు వ్యవస్థ పటిష్టకు సభ్యులకు మరింత చేరువ అయ్యేందుకు తీసుకోవలసిన చర్యలపై తగు సూచనలు, సలహాలు అందించవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ మన సొసైటీ తరపున దశమ (10) వార్షిక నివేదికను మీ ముందు ఉంచుతున్నాము. వాటిని ఆమోదించవలసినదిగా హాజరైన సభ్యులను కోరుచున్నాము.

1. గత ఆర్థిక సంవత్సరం 2020-21 లో సొసైటీ ఆర్థిక (ఆదాయ వ్యయాలు) కార్యకలాపములు
2. 2020-21 సంవత్సరమునకు ఆడిటరు గారిచే బ్యాలన్స్ షీటుపై నివేదిక
3. 2020-21 సంవత్సరమునకు వచ్చిన నికర లాభములను బైలా ప్రకారం రిజర్వు ఫండులకు పంపకం
4. 2021-22 సంవత్సరమునకు అంచనా బడ్జెట్టు ప్రవేశ పెట్టుటకు
5. బైలా ప్రకారం డిస్‌ప్యూట్ సెటిల్‌మెంట్ కమిటీ / ఆర్బిట్రేషన్ కమిటీ ఏర్పాటు చేయుట గురించి

ఈ ప్రతిపాదనలను మహాజన సభ ఆమోదం నిమిత్తం సమర్పిస్తున్నాం.

సహకారం భారతీయ సామాజిక జీవితంలో అంతర్భాగం. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా "ఒక్కరి కోసం అందరూ - అందరి కోసం ప్రతి ఒక్కరూ" అన్న సహకార సూత్రం ప్రాతిపదికగా సహకార సంస్థలు నిర్మాణం చెందాయి. అట్టి సహకార సంస్థలలో ముఖ్యమైనవి సహకార అర్బన్ / పట్టణ బ్యాంకులు మరియు సహకార పరపతి సంఘాలు.

2008 తర్వాత మొదలయిన ఆర్థిక సంక్షోభం తాకిడికి ప్రపంచంలోని పలు ఆర్థిక సంస్థలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటు మూసివేతకు గురి అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో సహకార సంస్థలు మాత్రం నిలద్రొక్కుకున్నాయి. ఈ నేపథ్యంలో సహకార సంస్థలు మెరుగయిన సమాజాన్ని నిర్మిస్తాయి అని ఐక్యరాజ్య సమితి 1912వ సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా పాటించాలని ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది.

సహకార పట్టణ బ్యాంకులలో ప్రభుత్వ అధికారుల నియంత్రణ లేకుండా ఉండేందుకు కేంద్ర కమిటీ సిఫారసులకు అనుగుణంగా రూపొందించిన మోడల్ యాక్టు ప్రాతిపదికగా మాక్స్ చట్టం (1995) మన రాష్ట్రంలోనే తొలిసారిగా రూపుదిద్దుకున్నది. ఈ చట్టంలో అధికారుల అనుచిత జోక్యానికి వీలు కల్పించలేదు. అందువలన ఆ సంస్థలు వాటి నిర్వహణలో పూర్తి స్వేచ్ఛగా పనిచేయగలుగుతున్నాయి. 2010 సం.లో అట్టి మాక్స్ చట్టం 1995 క్రిందే మన సొసైటీ AMC / EGDT / DCO / 2010 / 332 నెంబరుతో రిజిష్టరు అయినది.

# చైర్మన్ సందేశం

గౌరవనీయులైన సభ్యులారా!

ఈ 10వ వార్షిక సర్వసభ్య సమావేశానికి మీ అందరిని ఆహ్వానించటం నాకు దక్కిన విశేష గౌరవంగా భావిస్తున్నాను.

నా తరపున, మన పాలకవర్గం సభ్యుల తరపున, గౌరవ సభ్యులకు మరియు శ్రేయోభిలాషులకు వారు చూపిన సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ అనుపమాన సహకారం నిరంతర అండదండలు వల్ల మన సొసైటీ కో-ఆపరేటివ్ సొసైటీ వ్యవస్థలలో ఒకటిగా నిరంతరం అభివృద్ధి చెందుతున్న సంస్థగా నిలిచి ఉన్నది.

31-3-2021తో అంతమైన సంవత్సరానికి మన సొసైటీ సాధించిన ప్రగతితో బాటు ఈ దశాబ్ద కాలంలో ప్రగతిని పొందుపరచి పట్టికలు ఇవ్వడం జరిగింది.

సొసైటీని మరింత బలపరిచేందుకు, ఉత్తమ ఆశయాలను నెరవేర్చుకునేందుకు, మూల విలువలతో వ్యూహాత్మకంగా లక్ష్యాలను సాధించేందుకు, సమర్థ సంస్థాగత పాలనను కొనసాగిస్తాము.

## సొసైటీ పనితీరు 2020-21 :

మన సొసైటీ డిపాజిట్లలో 11.55% చొప్పన రూ. 4.03 కోట్లు వృద్ధి సాధించినది. ఋణాలు 20.07% చొప్పన రూ. 5.98 కోట్లు వృద్ధి సాధించినది. 31-3-2021 నాటికి డిపాజిట్లు రూ. 38.94 కోట్లు, ఋణాలు రూ. 35.76 కోట్లు స్థాయికి చేరాయి. మన సొసైటీ మరియు పాలకవర్గం సభ్యుల విశ్వాసాన్ని చూరగొనటంలో కృతకృత్యులయ్యారనుటకు ఇదొక నిదర్శనం.

2020-21 సం॥లో కోవిడ్ వల్ల ఆర్థిక, సామాజిక రంగాలు కుదేలయినప్పటికి మనసొసైటీ వనరుల సమీకరణలోను వాటి వినిమయంలోను క్రియాశీలక స్థితిని కొనసాగించగలుగుతుంది.

సమయానుకూలంగా సభ్యుల ప్రయోజనాలు కనుగుణంగా డిపాజిట్లు పథకాలు కాని, నూతన సేవలు కానీ, ప్రవేశపెట్టడం జరుగుతుంది.

లక్ష్యాలను చేరువయ్యేందుకు డైరెక్టర్లతో కమిటీలు ఏర్పాటు చేశాము. స్వల్పకాల వ్యవధులలో ఈ కమిటీలు సమావేశమవుతూ ఋణదరఖాస్తులు పరిశీలించి తగు మంజూరు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఋణ వసూళ్ళ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసర చర్యలు చేపడుతున్నాయి. అంతేకాక మొండి ఖాతాలను గుర్తించి, వసూళ్ళకు అవసరమైన నిర్దిష్ట చర్యలు సూచించడం జరుగుతున్నది. ఈ సంవత్సరము మన సొసైటీ ఆర్జించిన నికర లాభంలో ఇతర కేటాయింపుల తర్వాత మిగిలిన నికర లాభాన్ని వాటాదారులకు యథాప్రకారంగా 6 వ సంవత్సరం కూడా 16% డివిడెండును పంపిణీ చేసి ఆమోదము కొరకు మహాసభ ముందుంచాము. ఇతర కేటాయింపులలోని మొత్తం రిజర్వు నిధులలో ఉంచడం జరిగింది.

మన ఆడిటర్స్‌కి, వేల్యుయర్స్‌కి, అడ్వకేట్స్‌కి మరియు ఇతరులకి వారు అందిస్తున్న అమూల్య సలహాలు,సూచనలకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన సొసైటీ లక్ష్యాలను సాధించే దిశగా పని చేస్తున్న డైరెక్టర్లకు,సిబ్బందికి అభినందనలు తెలుపుతూ వారి అంకిత సేవలతోనే సొసైటీ ఇంతటి ప్రగతి సాధించగలిగింది అని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు నిరంతరం చూపిస్తున్న ఆదరాభిమానాలకు, సొసైటీ అభివృద్ధి కొరకై వారు అందిస్తున్న సహకారానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**సహకార శుభాకాంక్షలతో**

**పాలకవర్గం తరపున**

**రాజమహేంద్రవరం**

**తేదీ : 25-09-2021**

**జె. నారాయణ మూర్తి**, చైర్మన్

**అంతర్జాతీయ పరిణామాలు :** 2019లో చైనా నుండి వ్యాపించిన కరోనా వైరస్ వల్ల ప్రపంచంలో కోట్లాది ప్రజలు ఆ వైరస్ బారిన పడ్డారు మరియు లక్షలాది ప్రజలు మరణించారు. వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు ప్రజా కార్యకలాపాలపై తీవ్రమైన ఆంక్షలు విధిస్తున్నా 2, 3 దశలకు చేరుకుంది. మన దేశంలో రెండవ దశ వ్యాపించి చివరికి వచ్చింది. మన దేశంతో సహా కొన్ని ప్రముఖ దేశాలు ఇప్పటికే కొన్ని వ్యాక్సిలను తయారు చేసి ప్రజలకు వేస్తున్నాయి. ఈ విలయం వలన కోట్లాది మందిని ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ప్రభావితం చేసింది. దీనివలన పేదలు మరియు ధనికుల మధ్య అంతరం బాగా పెరిగింది. ఆర్థిక నష్టాలను అధిగమించాలంటే పేదలకు ఒక దశాబ్దకాలం పట్టవచ్చు. కోట్లాదిమంది ఉద్యోగాలు కోల్పోయారు.

**మనదేశ ఆర్థిక సామాజిక రాజకీయ పరిణామాలు :** కోవిడ్ సంక్షోభం వలన 2020-21 ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటు పడిపోవడంతో దేశ ప్రజల తలసరి ఆదాయం తగ్గిపోయింది. పెరిగిపోయిన నిరుద్యోగం, మూలపడిన విద్యావ్యవస్థ, ప్రైవేటు వైద్య సంస్థల విచ్చలవిడి దోపిడి లక్షల మంది జీవితాలను చిదిమేసింది.

ఆయిల్ గ్యాస్‌లపై సబ్సిడీ దాదాపు ఎత్తివేయడంపై ప్రజలు అధిక ధరలకు వాటిని కొనవలసి వస్తుంది. 1991 తర్వాత వచ్చిన సంస్కరణలు కొన్ని వర్గాలకే పరిమితమయ్యాయి. ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలన్నింటిని ప్రవేటీకరణ చేయుటకు దాదాపు రంగం సిద్ధము చేయుచున్నది. మనదేశంలో ప్రజలు కోట్ల మంది ఉన్నా ఆదాయ పన్ను పరిధిలో ఉన్నవారు బహు తక్కువ. అందులో ఉద్యోగస్తులే ఎక్కువ.

**మనదేశ బ్యాంకింగ్ రంగం -** ప్రభుత్వ బ్యాంకుల ప్రయివేటీకరణ తర్వాత మొత్తం 2052 బ్యాంకులలో అత్యధికంగా సహకార రంగ బ్యాంకులే ఉన్నాయి అవి1946. బ్యాంకులకు ఎదురవుతున్న ప్రస్తుత సవాలు నిరర్థక ఆస్తులే. బ్యాంకులలో వెలుగుచూస్తున్న మోసాలు, ఋణాలు ఎగవేతలు, వాటి పనితీరుని ప్రభావితం చేస్తున్నాయి. 7 లక్షల కోట్ల మొండి బాకీలు రద్దు చేసినా సరే వాటిలో వసూళ్ళు అతి స్వల్పమే. బ్యాంకుల వసూళ్ళలో అనేక రాయితీలు ఇవ్వడం వలన ప్రధానంగా నష్టపోయేది వాటాదారులే. బ్యాంకులను ప్రవేటీకరిస్తే జాతి ప్రయోజనాల కోసం ఏర్పడిన బ్యాంకులను లాభం కోసం పనిచేసే సంస్థలకు అప్పగించడమే. దీనివలన మోస పోయేది ప్రజలే. పాలకులు తమ స్వార్ధం ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరించటానికి చూస్తున్నారు. పైగా వాటిపై నిరాదరణ చూపడం, నిందలు మోపడం చేస్తున్నారు.

**ఎ.పి.స్టేట్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మరియు క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ :** మన సొసైటీల ఫెడరేషన్‌లో మనకు గత సంవత్సరము నుండి ఒక డైరెక్టర్ పదవి ఇచ్చి మనకు గౌరవప్రదమైన స్థానం కల్పించుట వలన మన సొసైటీ యొక్క ప్రాముఖ్యత పెరిగెను. ప్రస్తుత వైస్ చైర్మన్ అయిన శ్రీ యస్. రవీంద్రకుమార్‌గారు ఫెడరేషన్‌లో ఈ సంవత్సరము కూడా డైరెక్టరుగా ఎన్నికయి పదవిలో ఉన్నారని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

**సహకార ట్రిబ్యునళ్ళు :** రాష్ట్ర విభజనానంతరం మన రాష్ట్రంలో విజయవాడలోనే మనకు ఒకే ఒక్క ట్రిబ్యునల్ ఉంది. దీనివలన దూరప్రాంతాలకు చెందిన కక్షిదారులు మరియు వారి న్యాయవాదులకు అదనపు భారం ఏర్పడినది.

**మన సొసైటీ :** వంద సంవత్సరాలపైబడి కార్యకలాపాలు సాగిస్తున్న సహకార, అర్బన్ బ్యాంకులు మూడు మన రాజమహేంద్రవరం కేంద్రంగా పనిచేస్తున్నాయి. అట్టి రాజమహేంద్రవరంలో మన సంఘం 4-4-2011లో ప్రారంభించబడి ఇప్పటికే 10 వసంతాలు పూర్తి చేసుకోవడం మనకు గర్వకారణం. నేడు శ్రీ జె. నారాయణమూర్తి, చైర్మన్, శ్రీ ఎస్. రవీంద్రకుమార్, వైస్ చైర్మన్, శ్రీ ఎ.ఎన్.యస్.యస్.వి. రామారావు, సెక్రటరీ, శ్రీ పి. శ్రీనివాసమూర్తి, సహాయ కార్యదర్శి, శ్రీ కె. రామచంద్రరావు, ట్రెజరర్ గార్ల సారథ్యంలో బ్యాంకింగ్ మరియు ఇతర రంగాలలో నిష్ణాతులైన డైరెక్టర్ల తోడ్పాటుతో పాటు అనుభవం ఉన్న సహకార వాదులతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నది. మన సంస్థ కూడా సభ్యుల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతూ దీర్ఘకాలం కొనసాగాలని మనమంతా ఆశిద్దాం.

## అన్ని రంగాలలో మన సొసైటీ అభివృద్ధి ( రూ. లక్షలలో)

| క్రసంఖ్య | | 31 మార్చి 2020 | 31 మార్చి 2021 | పెరుగుదల | వృద్ధి % |
|---|---|---|---|---|---|
| 1. | షేరు మూలధనం | 126.74 | 175.75 | 49.01 | 38.67% |
| 2. | రిజర్వులు | 207.03 | 260.70 | 53.67 | 25.92% |
| 3. | పెట్టుబడులు | 520.37 | 694.11 | 173.74 | 33.39% |
| 4. | డిపాజిట్లు | 3491.27 | 3894.57 | 403.30 | 11.55% |
| 5. | ఋణములు | 2978.33 | 3576.14 | 597.81 | 20.07% |
| 6. | నికర లాభం | 59.13 | 61.26 | 2.13 | 3.60% |
| 7. | సభ్యులు | 3125 | 3310 | 185 | 5.92% |
| 8. | డివిడెండు | 16% | 16% | - | - |

## 31-3-2021 నాటికి బ్రాంచీల ఆర్థిక కార్యకలాపములు (రూ. లక్షలలో)

| క్ర. సంఖ్య | బ్రాంచిపేరు | ప్రారంభ తేదీ | డిపాజిట్లు | | ఋణములు | |
|---|---|---|---|---|---|---|
| | | | 2020 | 2021 | 2020 | 2021 |
| 1. | రాజమహేంద్రవరం | 04.04.2011 | 2478 | 2699 | 2417 | 2941 |
| 2. | కాకినాడ | 13.10.2014 | 946 | 1099 | 286 | 416 |
| 3. | తణుకు | 22.10.2015 | 67 | 97 | 275 | 219 |
| | టోటల్ | | 3491 | 3895 | 2978 | 3576 |

## వివిధ డిపాజిట్లలో వృద్ధి ( రూ. లక్షలలో)

| | 31 మార్చి 2020 | 31 మార్చి 2021 | + / (-) | % |
|---|---|---|---|---|
| సేవింగ్స్ బ్యాంక్ | 253.28 | 303.21 | 49.93 | 19.71 |
| స్పెషల్ సేవింగ్స్ బ్యాంక్* | 1.57 | 1.66 | 0.09 | 5.73 |
| కరెంటు అక్కౌంట్ | 1.45 | 1.59 | 0.14 | 9.65 |
| ఫిక్స్‌డ్ డిపాజిట్లు M/Q/H | 246.16 | 176.19 | - 69.97 | - 28.42 |
| ఐశ్వర్య డిపాజిట్లు (int. cululative) | 1571.63 | 1575.95 | 4.32 | 0.27 |
| డిపాజిట్స్-నెలవారీ వడ్డీ | | | | |
| సౌందర్య* | 155.42 | 119.21 | - 36.21 | - 23.30 |
| అమరావతి డిపాజిట్స్* | 63.04 | 63.04 | 0 | 0 |
| ధనలక్ష్మి డిపాజిట్స్* | 917.84 | 872.84 | - 45.00 | - 4.90 |
| గోల్డెన్ ఫిక్స్‌డ్ డిపాజిట్స్ | 113.68 | 566.07 | 452.39 | 397.95 |
| నిత్యనిధి ఫిక్స్‌డ్ డిపాజిట్స్ | 0 | 6.00 | 6.00 | 100% |
| **రికరింగ్ (మంత్లీ)** | | | | |
| రికరింగ్ డిపాజిట్స్ | 156.04 | 195.41 | 39.37 | 25.23 |
| నిత్యనిధి డిపాజిట్స్ | 11.16 | 13.40 | 2.24 | 20.07 |
| (* closed schemes) | | | | |
| **TOTAL** | 3491.27 | 3894.57 | 403.30 | |

## వివిధ ఋణాలలో వృద్ధి ( రూ. లక్షలలో)

| | 31 మార్చి 2020 | 31 మార్చి 2021 | + / (-) | % |
|---|---|---|---|---|
| గోల్డ్ లోన్స్ | 395.51 | 461.51 | 66.00 | 16.69% |
| టర్మ్ లోన్స్ (50M) | 297.13 | 200.89 | - 96.24 | - 32.38% |
| టర్మ్ లోన్స్ (60M) | 360.48 | 483.83 | 123.35 | 34.21% |
| టర్మ్ లోన్స్ (72M) | 274.35 | 274.18 | - 0.17 | - 0.06% |
| టర్మ్ లోన్స్ (84M) | 630.95 | 924.94 | 293.99 | 46.59% |
| సెక్యూర్డ్ ఓవర్‌డ్రాఫ్ట్ | 903.60 | 1122.26 | 218.66 | 24.20% |
| ఫిక్స్‌డ్ డిపాజిట్ లోన్స్ | 109.46 | 107.53 | - 1.93 | - 1.76% |
| ఫెస్టివల్ అడ్వాన్స్* | 1.04 | 1.00 | - 0.04 | - 3.84% |
| రూపులు | 5.81 | 0 | - 5.81 | - 100% |
| * వడ్డీలేదు | | | | |
| **TOTAL** | 2978.33 | 3576.14 | 597.81 | |

## రిజర్వులు మరియు కేటాయింపులు

**తీర్మానము**

2020-21 మిగులు లాభములను రిజర్వు ఫండ్‌లకు మళ్లించుట ద్వారా మన సంఘ రిజర్వులు 2021 మార్చి 31 నాటికి రూ. 2.61 కోట్లుగా ఉన్నవి. ఇది గత సంవత్సరము కంటే రూ. 59 లక్షలు ఎక్కువగా ఉన్నవి.

ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టం 1995లోని సెక్షన్ 16 మరియు బైలా ప్రకారం లాభాలను వివిధ నిధులకు కేటాయింపులు చేయుటకు మహాజన సభ అనుమతి కోరుచున్నాము.

స్థూల/నికరలాభములను 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఈ క్రింది విధముగా పంచుట జరిగినది.

| | | |
|---|---|---|
| స్థూల లాభము 2020-21 సంవత్సరానికి | | రూ. 77,63,613 |
| ప్రస్తుత లాభములో సభ్యులకు చెల్లించిన వడ్డీ | | - రూ. 16,37,703 |
| నికర లాభము | | రూ. <u>61,25,910</u> |
| రిజర్వులకు పంచిన నికర లాభము | | |
| 1. స్టాట్యుటరీ రిజర్వు నిధి | 30% | రూ. 18,37,773 |
| 2. డెఫిసిట్ (ద్రవ్యలోటు భర్తీ) నిధి | 20% | రూ. 12,25,182 |
| 3. డిఫర్డ్ పేమెంటు (డివిడెండు) నిధి | 20% | రూ. 12,25,182 |
| 4. బిల్డింగ్ ఎస్సెట్ (భవన) నిధి | 25% | రూ. 15,31,478 |
| 5. ఉద్యోగస్తుల సంక్షేమ నిధి | 3% | రూ. 1,83,777 |
| 6. సాధారణ (కామన్) నిధి | 2% | రూ. 1,22,518 |

**డివిడెండు మరియు రిజర్వులు** — **తీర్మానము :**

మన సంస్థ 2020-21 సంవత్సరమునకు మెంబర్లకు చెల్లించిన వాటా ధనముపై 16% (12% ఇంట్రస్ట్ లోంచి 4% రిజర్వ్ లోంచి ఇచ్చిన మొత్తం) డివిడెండు రూ. 18,63,391 ఈ విషయమును తీర్మానము ద్వారా ఈ మహాజనసభ ఆమోదము కొరకు ప్రతిపాదించుటకు సంతసించుచుయున్నాము.

**అన్‌క్లెయిమ్ డివిడెండు** — **తీర్మానము :**

1995 సహకార చట్టమును అనుసరించి 3 సం॥లు దాటిన పిమ్మట పొదుపు ఖాతాలు లేని సభ్యుల డివిడెండును 2017-18 సం॥నకు రూ. 5827 ల అన్ క్లయిమ్ డివిడెండును ప్రత్యేక ఖాతాకు మళ్లించుటకు సభ ఆమోదము నిమిత్తం మీ ముందు ఉంచుతున్నాము.

**ఖాతాదారులు, సిబ్బంది సమావేశాలు :**

సంఘ అభివృద్ధికి తగు నిర్ణయాలు చేయుట కొరకు మరియు వాస్తవ పరిస్థితులు తెలుసుకొనుటకై అప్పుడప్పుడు సమయానుకూలంగా మన సొసైటీ ఖాతాదారులతో సమావేశములు మరియు సిబ్బందితో ముఖాముఖి సమావేశములు జరుపుచున్నామని తెలియజేస్తున్నాము.

**పాలకవర్గము ఎన్నిక మరియు సమావేశములు :** — **తీర్మానము :**

ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘములు చట్టము 1995 సెక్షన్ 21,23 మరియు బ్యాంకు బైలా ప్రకారం 5వ వంతు పాలకవర్గ సభ్యులకు ప్రతి సంవత్సరము ఎన్నికలు నిర్వహించుకొనుచున్నాము.

ఈ సంవత్సరమునకు సర్వసభ్య సమావేశములో శ్రీ జె.నారాయణమూర్తి, ఛైర్మన్‌గా, శ్రీ సిహెచ్. వేంకటేశ్వర దత్తు, డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారని సభకు తెలియజేయుచున్నాము. మరియు ఆమోదించమని కోరుచున్నాము. ఈ సంవత్సరములో 01.4.2020 నుండి 31.3.2021 వరకు నెలకు రెండు రోజులు చొప్పున పాలకవర్గ సమావేశములు మరియు అవసరం వెంబడి ప్రత్యేక సమావేశములతో మొత్తం 23 సమావేశములు జరిగినవి. వాటి వివరములను ఈ నివేదికలో పొందుపరచుట జరిగినది. వాటిని సభను ఆమోదించమని కోరుచున్నాము.

**కమిటీలు :**

పాలకవర్గము సొసైటీ యొక్క వివిధ కార్యకలాపాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించుట కొరకు లోన్స్ కమిటీ, రికవరీ కమిటీ, ఆడిట్ కమిటీ, ఇన్వెస్ట్‌మెంట్ కమిటీ మరియు ఆర్బిట్రేషన్ కమిటీలు ఏర్పాటు చేసి సంస్థ కార్యకలాపములు సక్రమముగా జరిగేటట్లు జాగ్రత్త వహించుచున్నది.

**ఆస్తుల భీమా మరియు ప్రమాద భీమా :**

సొసైటీ యొక్క నగదు, తాకట్టులో ఉన్న బంగారు ఆభరణముల మరియు సొసైటీ చరాస్తుల భద్రతకోసం వాటిని ప్రతి సంవత్సరము భీమా చేయుచున్నాము.

సంక్షేమ కార్యక్రమాలలో 60 సం॥ల లోపు వయసున్న ఖాతాదారులకు, సేవింగ్స్ అక్కౌంట్స్‌లో రూ. 500/- ఉంటే ఉచిత ప్రమాదభీమా చేయుచున్నాము.

**కేవైసి నిబంధనలు :**

సభ్యులను సొసైటీలో చేర్చుకొన్నప్పుడు కేవైసి నిబంధనలు ప్రకారం జాయిన్ చేసుకొనుచున్నాము. ఇప్పటి వరకు ఇవ్వని సొసైటీ సభ్యులు తమ యొక్క ఆధార్ కార్డుల కాపీలను ఇవ్వవలసినదిగా కోరుచున్నాము. సభ్యులు తమ నివాస స్థలము మరియు టెలిఫోన్ నెంబరు మారిన యెడల సంఘ బ్రాంచీలకు వారి సౌకర్యార్థం తెలియజేయవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము. దీనివలన వారి డిపాజిట్లు మాచ్యూరిటీని ఋణాల వాయిదాల గడువు తేదిని మరియు ఇతర విషయాలను తెలుపుటకు సిబ్బందికి వీలు కలుగును.

**సంస్థ అభివృద్ధి - సిబ్బంది పాత్ర, సిబ్బంది నిర్వహణ, ప్రోత్సాహకాలు మరియు బోనస్ :**

సంస్థలో పనిచేసే సిబ్బంది ఒక ప్రక్క చురుకుగా లోన్లపై బకాయిలను, రెగ్యూలర్ ఇన్‌స్టాల్ మెంట్లను క్రమం తప్పకుండా వసూలు చేస్తూ మరొక ప్రక్క కాలపరిమితి తీరిన డిపాజిట్టు ఖాతాదారులకు ఫోన్ కాల్స్ /ఎస్.యం.ఎస్.ల ద్వారా గడువు తేదీని గుర్తు చేస్తూ అవసరం వెంబడి ఖాతాదారుల ఇళ్ళకు వెళ్లి ఖాతాల నిర్వహణ కాగితాలను అందజేసి ఒక టీమ్‌గా పనిచేయుచున్నారని తెలియజేయుచున్నాము. పాలక వర్గము నిర్ణయించిన లక్ష్యాలను, వారితో పాటు సిబ్బంది కూడా కలసి ఆ లక్ష్యాలను చిత్తశుద్ధితోను, పట్టుదలతోను కృషి చేస్తున్నారు. అలా పనిచేసినందుకు ప్రోత్సాహకాలుగా ఇన్‌సెంటివ్‌లు, బోనస్‌లు చెల్లించడం జరుగుతుంది. సిబ్బందికి ప్రతి సంవత్సరము నెల రోజులు జీతం బోనస్‌గా చెల్లించడం జరుగుతుంది. మరియు సిబ్బందికి మెడికల్ ఎయిడ్ సదుపాయం వారి స్థాయిని బట్టి కలుగజేయుచున్నాము. ఈ సంవత్సరం కోవిడ్ వైరస్ వలన ఇబ్బంది పడి ఆరోగ్య పరిరక్షణ ఖర్చులు అధికమయినట్లు భావించి వారికి కోవిడ్ అలవెన్స్ రూపేణ కొంత నగదు సహాయము చేయుటకు మన సంస్థ తీర్మానించింది. ఆఫీసు ఆర్డర్ ప్రకారం సంస్థ యందు సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించుబడుచున్నవని సభ్యులకు తెలియజేయుచున్నాము. సంఘం సొసైటీ అభివృద్ధి ప్రస్థానములో ఉద్యోగుల పాత్ర కూడా కీలకమైనది. ఇతర సంస్థలకు భిన్నంగా సిబ్బంది క్రమశిక్షణతో ఖాతాదార్లకు వేగవంతమైన సేవలు మరియు ఇంటి వద్దకే సేవలు కూడా చేయుట వలన సంఘం బహుముఖముగా అభివృద్ధి చెందినది. సిబ్బంది సేవలపట్ల ఖాతాదార్లు కూడా సంతృప్తికరంగా ఉన్నారని భావిస్తున్నాము.

**సంఘ సభ్యులు మరియు వారికి డివిడెండు మరియు ఉచిత కానుకలు :**

సంఘ సభ్యులే సంఘం యొక్క యజమాన్యం. వారి యొక్క షేరు మూలధనంపై సంస్థ ప్రారంభించబడిన రెండవ ఏడాది నుండి డివిడెండు చెల్లింపు ప్రారంభమై గత ఐదు సంॱలుగా 16% డివిడెండు క్రమం తప్పకుండా చెల్లిస్తూ ఈ సంవత్సరము కూడా 16% డివిడెండు చెల్లిస్తున్నందుకు సంతోషిస్తున్నాము. ప్రతి సంవత్సరము ఉచిత కానుకలు అందజేస్తూ వారి అభిమానము చూరగొనుచున్నాము.

**కొత్త సాంకేతిక - సభ్యులకు సేవలు :**

ఎప్పటికప్పడు సరికొత్త సాంకేతిక ప్రవేశ పెట్టినందు వలన అన్ని బ్రాంచీలు ఒకదానితో ఒకటి అనుసంధానం అయినవి. దీనివలన వేగవంతమైన, ఖచ్చితమైన, పారదర్శకమైన సేవలు అందించుట ద్వారా ఖాతాదారుల మన్ననను చూరగొనుచున్నాము. మరియు హెచ్.ఓ. పర్యవేక్షణకు ఆన్‌లైన్ ద్వారా వీలు కలిగినది.

**సహకార సంస్థ లక్ష్యాలు :**

1. ఒక సహకార సంస్థ ఎల్లప్పడూ సంస్థ లాభాలు అధికం చేయటానికి బదులు సేవలు అధికం చేయాలి.
2. పోటీలో మిగతా సంస్థల కన్నా సహకార సంస్థ బలహీనంగా కాక అన్ని విధాల బలంగా నిలదొక్కుకోవాలి.
3. సంస్థ స్వయం సహాయం చేసుకొంటూ స్వయం స్వావలంబనం సాధించాలి, అంతే కాని బయటి సంస్థల మీద ఆధారపడకూడదు.
4. సంస్థ అభివృద్ధే కాకుండా, సంస్థ సభ్యుల అభివృద్ధిమీద కూడా దృష్టి పెట్టాలి.

## బ్రాంచీల వారి స్టాఫ్ వివరములు

### రాజమహేంద్రవరము

| | | |
|---|---|---|
| 1. | వి. వీరభద్రరావు | సిఇవో |
| 2. | ఏ.వి. రవీంద్రబాబు | మేనేజరు |
| 3. | ఎమ్. జ్యోతిబాబు | క్యాషియర్/క్లర్క్ |
| 4. | ఎ. శ్రీహరి ప్రసాద్ | క్యాషియర్/క్లర్క్ |
| 5. | ఎన్. విఠల్ రావు | క్యాషియర్/క్లర్క్ |
| 6. | వి. రాహుల్ | సబ్ స్టాఫ్ |
| 7. | కె. బాబూరావు | గోల్డ్ అప్రయిజర్ |

### కాకినాడ

| | |
|---|---|
| 1. కె.ఎస్.చక్రధరరావు | మేనేజరు |
| 2. పి.కృష్ణవేణి | క్యాషియర్/క్లర్క్ |
| 3. కె.సూర్యనారాయణమూర్తి | సబ్ స్టాఫ్ |

### తణుకు

| | |
|---|---|
| 1.ఎమ్. బాలయోగి | మేనేజరు |
| 2.పి. శ్రీనివాసరావు | పి.ఆర్. ఓ. |
| 3.యం.ఎస్.ఎస్.కె.దీపక్ | క్యాషియర్/క్లర్క్ |
| 4. పతివాడ అన్వేష్ | సబ్ స్టాఫ్ |

# చిల్లర నగదు (సొమ్ము) బదిలీలు

**ఇంటర్‌నెట్ / మొబైల్ బ్యాంకింగ్ మొదలగు ఆన్‌లైన్ ఛానల్స్ ద్వారా అనేక రకాలుగా సొమ్ము బదిలీలు బ్యాంకుల సహాయముతో జరుగుతున్నాయి.**

| వివరాలు | NEFT | RTGS | IMPS |
|---|---|---|---|
| బదిలీకి తీసుకునే సమయం | కొన్ని గంటలు | వెంటనే | వెంటనే |
| ఖాతాదారులకు వీలయ్యే సమయాలు | 24×7 రోజులు 24 గంటలూ వారంతములు మరియు బ్యాంకు సెలవులలో కూడా | ఉదయం 7.00 గం.ల నుండి సా. 6.00 గం.ల వరకు వారంరోజులు మరియు పనిచేసే శనివారాలు | 24 × 7 రోజులు 24 గంటలూ, వారాంతములు మరియు బ్యాంకు సెలవులలో కూడా |
| కనీస సొమ్ము బదిలీ | కనీసము లేదు | కనీసం రూ.2 లక్షలు | కనీసం లేదు |
| గరిష్ఠ సొమ్ము బదిలీ | ఎంతైనా | ఎంతైనా | గరిష్టం రూ.2 లక్షలు |

మా ఖాతా కలిగిన పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల ద్వారా NEFT / RTGS పంపబడును మరియు తీసుకొనబడును. బ్యాంకుల వివరాలు :

**1.IDBI BANK : A/c No. 0094104000177276, IFSC Code : IBKL0000094, Branch : Danavaipeta, Rajahmundry.**
**2.LAKSHMI VILAS BANK : A/c. No.0605327000000204, IFSC Code : LAVB0000605 Branch : T. NAGAR, Rajahmundry**
**3.FINCARE SMALL FINANCE BANK : A/c. No. 19100014728894, IFSC Code : FSFB0000001 Branch : Main Road, Rajahmundry**
**4. THE VISAKHAPATNAM CO-OPERATIVE BANK LTD. A/c. No. 048100100000262, IFSC Code : IBKL0031VCB, Branch : Danavaipeta, Rajahmundry.**

పై బ్యాంకుల ద్వారా NEFT / RTGS మొదలగు ఆర్థిక కలాపములు సభ్యులు చేసుకొనవచ్చును. ఈ సౌకర్యము సొసైటీ పనిచేసే రోజులలో మాత్రమే కలుగజేయబడును. శెలవు దినములు, ఆదివారములు, శనివారం మధ్యాహ్న సమయాలు అనగా 1 గంట తర్వాత ఈ సౌకర్యము కలుగజేయబడదు. ఈ సౌకర్యము కోసం ఖాతాదారులు సొసైటీ బ్రాంచికి వచ్చి వారు పంపవలసిన ఖాతా నెం. బ్యాంకు పేరు, అక్కౌంటు నెం. IFSC Code, బ్రాంచి పేరు మొదలగునవి తప్పనిసరిగా మీ రిక్వస్టు ఫారమ్‌లలో వ్రాయవలెను. కావలసిన వివరములు సరిగా వ్రాసారో లేదో మరొకసారి సరిచూచుకోవలెను.

మీరు ఎక్కడ నుండి అయినా మా ఖాతా కలిగిన బ్యాంకుకు NEFT/RTGS పంపిన తర్వాత మీరు ఎవరి అక్కౌంటుకు పంపారో వారి పేరు, ఖాతా నెం. తప్పనిసరిగా మెయిల్ ద్వారా గాని, వాట్సాప్ మెస్సేజ్ ద్వారా గాని మాకు పంపవలెను. మా మెయిల్ cmacs@rediffmail.com whatsapp no. 94911 48510.

## ఆన్‌లైన్ ఆర్థిక కార్యకలాపాల భద్రత మరియు జాగ్రత్తలు

సురక్షితమైన ఆన్‌లైన్ ఆర్థిక కలాపాల కొరకు ఈ క్రింది నియమాలు పాటించండి.

1. ఈ క్రింది వాటిని ఎవరికి తెలుపకండి వారు బ్యాంకు ఉద్యోగస్తులైనా సరే -
   ఎ) వన్‌టైమ్ పాస్‌వర్డ్ (OTP) / నెట్ బ్యాంకింగ్ పాస్ వర్డ్
   బి) ATM / ఫోన్ బ్యాంకింగ్ పిన్
   సి) CVV నంబరు
   డి) Expiry తేది
2. పై వాటిని మెయిల్ ద్వారా అడిగినా కూడా ఎవరికి చెప్పొద్దు. ఒక వేళ చెబితే వెంటనే బ్యాంక్ అధికారులకు తెలియపర్చండి.
3. స్ట్రాంగ్ పాస్‌వర్డ్‌ని ఒక్కొక్క ఎక్కౌంట్‌కి ఒక్కొక్కటి ఉపయోగించండి. ఐ.డి. లేదా పాస్‌వర్డ్‌కి విడివిడిగా కలసిన పదాలతో ఊహించడానికి వీలులేని విధంగా ఏర్పరచండి.
4. ఆన్‌లైన్ బ్యాంకింగ్ అక్కౌంటుల పాస్‌వర్డ్ తరచు మార్చండి.
5. ఆల్ఫాబెట్‌లోని అప్పర్ కేస్ మరియు లోయర్ కేస్‌లు మరియు స్పెషల్ క్యారక్టర్స్‌తో పాస్‌వర్డ్‌ని స్ట్రాంగ్‌గా ఏర్పరచండి.
6. ఎల్లప్పడు వర్చువల్ కీబోర్డులను ఆన్‌లైన్ బ్యాంకింగ్ సర్వీసులలో లాగ్ అయినప్పడు ఉపయోగించండి. ముఖ్యముగా పబ్లిక్ కంప్యూటర్ / సైబర్ కేఫ్ / లేదా షేర్డ్ కంప్యూటర్ ఉపయోగించినపుడు ఆర్థిక కార్యకలాపములు చేయవద్దు. ఎందుకంటే మీ యొక్క పేరు లేదా పాస్‌వర్డ్‌ని దొంగిలించే అవకాశం ఉండవచ్చు.

## సహకార సూత్రాలు

1. స్వేచ్ఛా పూర్వక ఐచ్ఛిక సభ్యత్వం
2. సభ్యులచే ప్రజాస్వామ్య నియంత్రణ
3. సభ్యుల ఆర్థిక భాగస్వామ్యం
4. స్వతంత్ర ప్రతిపత్తి స్వేచ్ఛ
5. విద్య, శిక్షణ, సమాచారము
6. సహకార సంస్థల మధ్య సహకారము
7. సమాజ శ్రేయస్సు


# గత 10 సంవత్సరాలలో మన సొసైటీ ప్రగతి

రూ॥ లక్షలలో


| సం॥రము | మూలధనము | రిజర్వులు | పెట్టుబడులు | డిపాజిట్లు | ఋణాలు | నికర లాభాలు | సభ్యులు | డివిడెండ్లు % |
|---|---|---|---|---|---|---|---|---|
| 2011-12 | 26.21 | 0 | 75.04 | 527.30 | 440.48 | (3.75) | 800 | - |
| 2012-13 | 32.32 | 0 | 273.56 | 824.62 | 542.78 | 5.29 | 950 | 9 |
| 2013-14 | 43.74 | 5.29 | 324.53 | 1161.88 | 827.07 | 9.08 | 1225 | 12 |
| 2014-15 | 48.40 | 13.51 | 448.19 | 1901.00 | 1336.70 | 8.33 | 1575 | 14 |
| 2015-16 | 61.19 | 17.28 | 785.55 | 2513.15 | 1899.23 | 39.04 | 1700 | 16 |
| 2016-17 | 70.08 | 56.20 | 420.36 | 2843.88 | 2361.66 | 46.48 | 2058 | 16 |
| 2017-18 | 83.91 | 97.69 | 290.70 | 2780.88 | 2540.56 | 55.05 | 2424 | 16 |
| 2018-19 | 106.44 | 149.25 | 523.11 | 3213.68 | 2893.14 | 62.58 | 2817 | 16 |
| 2019-20 | 126.24 | 207.03 | 520.37 | 3491.27 | 2978.33 | 59.13 | 3125 | 16 |
| 2020-21 | 175.75 | 260.70 | 694.11 | 3894.57 | 3576.14 | 61.26 | 3310 | 16 |


# CHANAKYA MMA CO-OP. SOCIETY LIMITED
## DEVELOPMENT REPORT

**DEPOSITS SPLIT**
**TOTAL 3895 LAKHS**




**ADVANCES SPLIT**
**TOTAL 3576 LAKHS**



## అకౌంట్స్ ఆడిట్ తీర్మానము :

సొసైటీ స్టాట్యుటరీ ఆడిట్ 2020-21 సం॥నకు డి.కామేశ్వరరావు & కో, చార్టర్డ్ అకౌంటెంట్స్ వారిచే జరుపబడినది. వారు ఇచ్చిన రిపోర్టును ఈ నివేదికలో సభకు సమర్పించుట జరిగినది. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 2021-22 సం॥రానికి కూడా పై వారిని మన సొసైటీ అకౌంట్స్ ఆడిట్ చేయుటకు మరియు వారికి చెల్లించవలసిన ఆడిట్ ఫీజు కొరకు చేసిన ప్రతిపాదనను ఆమోదించవలసినదిగా ఇందుమూలముగా సభను కోరుచున్నది.

## కృతజ్ఞతలు :

ఈ సంస్థ అభివృద్ధికి సహకరించుచున్న గౌరవ సభ్యులకు, డిపాజిటర్లకు, ఋణగ్రహీతలకు, శ్రేయోభిలాషులకు మరియు మాజీ పాలకవర్గ సభ్యులకు నా కృతజ్ఞతాభివందనములు. ముఖ్యంగా సొసైటీని అభివృద్ధి పథంలో నడుపుటకు ఎప్పటికప్పుడు వారి సలహాలు, సూచనలు అందిస్తూ మాకు వారి సహాయ సహకారాలు అందిస్తున్న సహకార శాఖ రిజిష్ట్రార్ వారికి, జిల్లా సహకార శాఖ అధికారికి, డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి మరియు వారి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు, సొసైటీ వ్యాపార అభివృద్ధిలో తోడ్పడుచున్న ఆడిటర్లకు, లీగల్ అడ్వైజర్స్, సొసైటీ ప్యానల్ ఇంజనీర్స్ మరియు కంప్యూటర్ సేవలందిస్తున్న **MIS Software, Hyderabad** యాజమాన్యం వారికి, సిబ్బందికి మా అభినందనలు. ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులకు, సంస్థ స్థాపించిన నాటినుండి మాకు వారి అమూల్యమైన సలహాలను అందిస్తూ మా వెంట ఉన్న కో - ఆపరేటివ్ పితామహుడు, **NAFCUB** డైరెక్టర్ విశాఖపట్నం కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎమిరిటస్ శ్రీ మానం ఆంజనేయులు గారికి ప్రత్యేక వందనములు. సొసైటీ పురోభివృద్ధికి నిరంతరము శ్రమిస్తున్న డైరెక్టర్లు మరియు వారి సూచనలకు, బోర్డు ఆశయాలకు అనుగుణంగా అంకిత భావముతో పనిచేయుచున్న ప్రస్తుత సిబ్బందికి అభివందనములు.

ఈ మహాజన సభకు విచ్చేసిన అందరికీ సొసైటీ పాలకవర్గం తరుపున అభివందనలు తెలియజేస్తూ పాలకవర్గం, సభ్యులకు జవాబుదారీగా ఉంటుందని హామీ ఇస్తూ సంస్థ సేవలను ఉపయోగించుకోగలరని ఆశిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా ప్రతీ ఒక్కరిని కోరి ప్రార్థిస్తూ నమస్కారములు సమర్పించుకొనుచున్నాము.

ఇట్లు భవదీయులు

సొసైటీ పాలకవర్గం తరుపున

**జె. నారాయణమూర్తి**

చైర్మన్

CHANAKYA MULTI PURPOSE MUTUALLY AIDED COOPERATIVE SOCIETY LIMITED

RAJAHMUNDRY NO.AMC/EGDT/DCO/2010/332

# 74-9-10, Old Andhra Bank Building, Prakash Nagar, Rajahmundry-533103.

Income & Expenditure Account for the year ended 31-03-2021

| As on 31-03-2020 | Expenditure (in ₹) | Sch. | As on 31-03-2021 | As on 31-03-2020 | Income (in ₹) | Sch. | As on 31-03-2021 |
|---|---|---|---|---|---|---|---|
| 3,60,84,187 | Interest Expended | 3 | 4,14,21,903 | 4,24,53,650 | Interest Earned | 7 | 4,25,75,517 |
| 41,19,631 | Operational Expenses | 4 | 44,09,060 | 57,03,314 | Interest Received on Deposits | | 1,13,63,331 |
| 28,92,826 | Administrative Expenses | 5 | 32,53,782 | 10,98,178 | Other Incomes | 8 | 15,07,190 |
| 2,44,771 | Depreciation | 6 | 2,35,384 | | | | |
| 59,13,727 | *Net Profit* | | 61,25,910 | | | | |
| 4,92,55,142 | | | 5,54,46,039 | 4,92,55,142 | | | 5,54,46,039 |

As per our Audit Report of even date annexed
M/s D.KAMESWARA RAO & CO.,
CHARTERED ACCOUNTANTS
Firm Registration No.000774S

K VENKATESWARLU
PARTNER
MEM. NO : 022628
UDIN : 21022628AAAACS2068

Place : Rajahmundry
Date :03-09-2021

For Chanakya Multi Purpose Mutually Aided Co-Operative Society Ltd.

Chairman | Vice Chairman | CEO

## CHANAKYA MULTI PURPOSE MUTUALLY AIDED COOPERATIVE SOCIETY LIMITED

RAJAHMUNDRY NO.AMC/EGDT/DCO/2010/332, # 74-9-10, Old Andhra Bank Building, Prakash Nagar, Rajahmundry-533103.

### BALANCE SHEET AS ON 31st MARCH 2021

| Amount in ₹ as on 31-3-2020 | LIABILITIES | Sch. | Amount in ₹ as on 31-3-2021 |
|---|---|---|---|
| | **1. CAPITAL:** | | |
| *1,50,00,000* | Authorised Capital | | 1,50,00,000 |
| 1,26,22,016 | Subscribed & Paid Up Share Capital | | 1,75,72,700 |
| 1,475 | Nominal Membership Share Capital | | 1,475 |
| 850 | *Associate Membership Share Capital* | | 850 |
| | **2. RESERVES & SURPLUS:** | | |
| 2,07,02,777 | Reserve Funds | 1 | 2,60,70,612 |
| | **3. DEPOSITS:** | | |
| 2,53,28,460 | a) Savings Bank | | 3,03,20,513 |
| 2,46,16,141 | b) Fixed Deposits | | 1,76,19,199 |
| 15,71,63,412 | c) Iswarya Deposits | | 15,75,94,992 |
| 1,55,41,500 | d) Soundarya Deposits | | 1,19,21,500 |
| 11,16,000 | e) Nityanidhi Deposits | | 13,40,000 |
| 1,56,03,904 | f) Recurring Deposits | | 1,95,40,985 |
| 1,44,526 | g) Current Account | | 1,59,224 |
| | *Interest Payable on deposits* | | |
| 63,04,500 | h) Amaravathi Fixed Deposit | | 63,04,500 |
| 1,56,848 | i) Special Savings | | 1,65,594 |
| 9,17,83,869 | j) Dhanalaxmi Deposits | | 8,72,83,869 |
| 1,13,68,208 | k) Golden Fixed Deposits | | 5,66,07,022 |
| | l) Nithy Nidhi Fixed Deposits | | 6,00,000 |
| | **4. OTHER LIABILITIES:** | | |
| 77,325 | Expenses Payable | | 5,21,000 |
| 45,13,335 | Interest recoverable on NPA | | 1,08,67,021 |
| 39,890 | Sundry Creditors | | 48,466 |
| 23,995 | Interest provision on members | | 19,880 |
| 1,57,250 | Locker Rent Advance | | 1,95,750 |
| 18,665 | Unclaimed Dividend | | 34,355 |
| 43,361 | GST Payable | | 1,11,789 |
| | Varalakshmi Rupulu | | 450 |
| | **5. NET PROFIT** | | |
| 59,13,727 | Current Year Net Profit | | 61,25,910 |
| | Notes to Accounts | 8 | |
| **39,32,42,035** | **TOTAL** | | **45,10,27,656** |

| Amount in ₹ as on 31-3-2020 | ASSETS | Sch. | Amount in ₹ as on 31-3-2021 |
|---|---|---|---|
| | **1. CASH & BANK BALANCES:** | | |
| 4,09,63,292 | Cash and Bank Balances | 2 | 2,16,17,254 |
| | **2. INVESTMENTS:** | | |
| 5,15,36,985 | FDs in other banks | | 6,56,90,865 |
| 4,25,209 | Interest Accrued on FDs | | 36,20,240 |
| 1,00,100 | Investiment in Share A/c | | 1,00,100 |
| | **3. LOANS & ADVANCES:** | | |
| 3,95,50,644 | Gold Loans | | 4,61,50,656 |
| 3,60,48,224 | Term Loans | | 4,83,82,696 |
| 1,09,45,827 | FD Loans | | 1,07,53,051 |
| 9,03,59,724 | Secured OD | | 11,22,26,295 |
| 1,04,275 | Festival Advance | | 99,600 |
| 5,81,400 | Recoverable for Varalakshmi Rupulu | | - |
| 6,30,94,873 | Term Loans (84 Months) | | 9,24,93,623 |
| 2,97,13,086 | Term Loans Smart (50 Months) | | 2,00,89,454 |
| 2,74,35,294 | Term Loans Medium (72 Months) | | 2,74,18,458 |
| | **4. FIXED ASSETS:** | 6 | |
| 50,573 | Air Conditioners | | 45,516 |
| 53,893 | Computers & Software | | 54,985 |
| 11,31,938 | Furniture & Electricals | | 10,65,213 |
| 3,48,192 | Lockers | | 4,76,669 |
| 2,80,202 | Safe Room | | 2,52,182 |
| 43,231 | Generator | | 36,746 |
| | **5. OTHER ASSETS:** | | |
| 23,240 | Electricity Deposit | | 23,240 |
| 2,10,000 | Rental Deposit | | 2,30,000 |
| 5,389 | Telephone Deposit | | 5,389 |
| 700 | Special Adhesive Stamps | | 1,600 |
| 1,96,422 | Suspense Account | | 76,708 |
| 6,521 | GST Input | | - |
| 32,801 | Income tax Refund Due | | 1,17,116 |
| **39,32,42,035** | **TOTAL** | | **45,10,27,656** |

As per our Audit Report of even date annexed
**M/s D.KAMESWARA RAO & CO.,**
CHARTERED ACCOUNTANTS
Firm Registration No.001714S

K VENKATESWARLU
PARTNER
MEM. NO : 022628
UDIN : 21022628AAAACS2068

Place : Rajahmundry
Date :03-09-2021

**For Chanakya Multi Purpose Mutually Aided Co-Operative Society Ltd.**

Chairman | Vice Chairman | CEO

## CHANAKYA MULTI PURPOSE MUTUALLY AIDED COOPERATIVE SOCIETY LIMITED

### RAJAHMUNDRY NO.AMC/EGDT/DCO/2010/332

### Directors Attendance Statement from 01-04-2020 to 31-03-2021

| Sl. No. | Name | Designation | May-20 | | | June-20 | | July-20 | | August-20 | | September-20 | | October-20 | | November-20 | | December-20 | | January-21 | | February-21 | | March-21 | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | 09-May-20 | 23-May-20 | 31-May-20 | 13-Jun-20 | 24-Jun-20 | 11-Jul-20 | 25-Jul-20 | 08-Aug-20 | 29-Aug-20 | 12-Sep-20 | 26-Sep-20 | 10-Oct-20 | 23-Oct-20 | 13-Nov-20 | 30-Nov-20 | 12-Dec-20 | 26-Dec-20 | 09-Jan-21 | 27-Jan-21 | 15-Feb-21 | 27-Feb-21 | 13-Mar-21 | 27-Mar-21 |
| 1 | Sri J NARAYANA MURTHY | Chairman | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P |
| 2 | Sri S RAVINDRA KUMAR | Vice Chairman | P | P | P | P | P | P | P | A | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | A | P |
| 3 | Sri A N S S V RAMA RAO | Secretary | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P |
| 4 | Sri KOLA RAMACHANDRA RAO | Treasurer | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P |
| 5 | Sri P SRINIVASA MURTHY | Joint Secretary | A | A | A | A | A | P | P | P | A | A | A | A | A | A | P | A | A | A | A | P | P | P | P |
| 6 | Sri CH. VENKATESWARA DUTT | Director | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | A | P | P | P | P | P | P | P | P |
| 7 | Sri P NAGESWARA RAO | Director | P | P | P | P | P | P | P | A | P | A | P | P | P | P | A | P | P | P | P | P | P | P | P |
| 8 | Sri S P B PRASADA RAO | Director | P | P | P | P | P | P | P | P | P | A | P | P | P | P | A | A | A | P | A | P | P | P | P |
| 9 | Sri K DURGA PRASAD | Director | P | P | P | P | P | P | P | P | A | A | A | A | A | A | A | A | A | A | P | P | P | P | P |
| 10 | Sri J.Srinivas Gopal | Director | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | P | A | P | P | P | P |

For Chanakya Multi Purpose Mutually Aided Co-Operative Society Ltd.

Place : Rajahmundry
Date : 03-09-2021

Chairman

Vice Chairman

CEO